# బాలల సమాచారం

జనవరి - మార్చి - 2023 సంచిక - 31




## నేటి బాలలు నేటి పౌరులు !


STATE LEVEL CONSULTATION ON
UGS AND SUBSTANCE ABUSE AMONG CHILDREN
IN ANDHRA PRADESH
Venue : Hotel Swarna Palace, Vijayawada
ATE COMMISSION FOR PROTECTION OF CHILD RIGHTS, WOMEN DEVELOPMENT & CHILD WELFARE DEPARTMENT
INVESTIGATION DEPARTMENT, CHILD RIGHTS ADVOCACY FOUNDATION - CRAF




GIRL CHILD DAY - 2023
ంగలి వెంకయ్య సమావేశ మందిరం
PINGALI VENKAYYA CON
ERENCE HALL




జాతీయ బాలికల దినోత్సవం-2023
NATIONAL GIRL CHILD DAY - 2023




District Level
ANCHAYA
& CRC'S INTERFACE
Swarna Palace, Vijayawada.
OUNDATION - CRAF



# బాలలపై మాదక ద్రవ్యాల ప్రభావం-నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశము




రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో బాలలపై మత్తు పదార్థాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని, ప్రత్యేకంగా ఈ సమస్య విద్యాసంస్థల వద్ద ఎక్కువగా కనిపిస్తుందని, దీనిపై సంబంధిత శాఖల అధికారులు, పాఠశాలలు, కళాశాలల వద్ద పటిష్ఠమైన నిఘా పెంచవలసిన అవసరం ఉందని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, ఐ.ఎ.యస్ అభిప్రాయపడ్డారు. వీధి బాలల – అనాథలపై గంజాయి, పొగత్రాగడం వంటి వ్యసనాలకు అలవాటు పడడం ఎక్కువగా కనిపిస్తుందని, మాధక ద్రవ్యాలకు బానిస అవడం వలన బాలల ఆరోగ్యంపై తీవ్రప్రభావాన్ని చూపుతాయని, అంతే కాకుండా నేర గణనను, ముఖ్యంగా బాల నేరస్తుల సంఖ్యను పెంచి, దేశభవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.




ఫిబ్రవరి 28, 2023న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమీషన్, ఆంధ్రప్రదేశ్ క్రైమ్ ఇన్వేస్టిగేషన్ డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ మహిళ శిశు అభివృద్ధి సంస్థ & చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బాలలపై మాధక ద్రవ్యాల ప్రభావం – నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు అనే అంశంపై విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సదస్సుకు గౌరవనీయులు రవిచంద్ర ఐ.ఎ.యస్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించినారు.

ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంఘం. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. పలు విషయాలలో బాలలపై జరుగుతున్నటువంటి హింసలను, నేరాలను అరికట్టడంలో మైనర్ల రక్షణ మరియు సంక్షేమం కొరకు బాలల హక్కుల కమీషన్ చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి యొక్క పాత్రను రవిచంద్ర కొనియాడారు. విద్యార్థి దశనుంచే పిల్లలకు క్రమశిక్షణ, మంచి అలవాట్లు నేర్పడం మాదకద్రవ్యాలు ఇతర అసాంఘీక కార్యక్రమాల పట్ల అవగాహన కలిగించడం, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీస్ ఆథారిటీ మెంబర్ సెక్రటరీ యం. భబిత మాట్లాడుతూ పిల్లలు ముఖ్యంగా బాలికలు మత్తు పదార్థాలకు, పొగత్రాగడం వంటి వ్యసనాలకు బానిసలవడం విచారకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీస్ ఆథారిటీ అక్రమ రవాణా – బాలల అక్రమ రవాణా, బాలబాలికలను పనిలో పెట్టుకోవడం, చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయించడం బాల్య వివాహాలు ఇతర నేరాలపై సంబంధిత అధికారులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. మైనర్లపై నేరాలు జరిగినచో వారిని రక్షించడం, చట్టపరంగా నింధితులపై తీసుకోవాల్సిన చర్యలు, బాధితులు వారి కుటుంబ సభ్యులకు న్యాయపరమైనటువంటి సలహాలు ఇవ్వడంవలో ముందు భాగంలో ఉంటాయని బభిత హామీ ఇచ్చారు. చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలు వారికి గంజాయి, మత్తు పదార్థాలు అక్రమ రవాణా చేస్తూ మైనర్లకు సరఫరా చేస్తున్న వారిపై ఎక్సైజ్, సబ్ పోలీస్ సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులు కఠినంగా వ్యవహరించాలని భబిత ఆదేశించారు.




సిఐడి ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (యస్పి) కె.జి.వి. సరిత తమ సందేశమిస్తూ 75 సం॥రాల స్వాతంత్ర్య వచ్చిన తరువాత కూడా ఆజాదీ కా అమృత్ – మహోత్సవ్ జరుపుకుంటున్న సందర్భాల బాలలపై మత్తు పదార్థాల ప్రభావం, మత్తు పదార్థాలకు చిన్నపిల్లలు బానిసవ్వడం వంటి అంశాలపై చర్చించడం విచారకరమని అన్నారు. మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తులు బాలలకు చేరకుండా చూడడం వంటి నేరాలు పోలీసుశాఖకు మాత్రమే సంబంధించిన అంశం కాదని ఇతర శాఖలు ప్రభుత్వ మరియు స్వచ్ఛంధ సంస్థలు చొరవ చూపినప్పుడే మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారణ చేయగలమన్నారు. బాలలను మత్తు పదార్థాల వాడకం నుండి ఎలా నియంత్రించాలో మెళకువలపై ఒక గంట వ్యవధి సెషన్ తీసుకున్నారు.

బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ, కార్యక్రమానికి మహిళా – శిశు సంక్షేమ శాఖ నుండి, పోలీసు శాఖ నుండి, సిడబ్ల్యూసి నుండి, సచివాలయాల మహిళా పోలీసు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ అధికారులు, స్వచ్ఛంధ సంస్థలు నుండి హాజరవడం హర్షనీయం అన్నారు. ఈ మధ్యకాలంలో చిన్న పిల్లలు మత్తు పదార్థాలకు, మధ్యం గంజాయి ఇతర దురఅలవాట్లకు బానిసలు అవడం, తద్వారా నేరాలకు పాల్పడడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని, ఈ విషయమై బాలల హక్కుల సంఘం పరిష్కారం చూపే విధంగా ఈ రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంను నిర్వహిస్తుందని అన్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాలు పిల్లలను (టార్గెట్) దృష్టిలో ఉంచుకొని, అక్రమ వ్యాపారాలను చేస్తున్నాయని దీనిపై పిల్లల భవిష్యత్తు పాడవుతుండడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు.

పోలీసు వారు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, విద్యాశాఖ, వైద్య – ఆరోగ్యశాఖ, స్వచ్ఛంధ సంస్థలు, మాదక ద్రవ్య అక్రమ రవాణా ముఠాలపై వారి కార్యకలాపాలకు పటిష్ట నిఘా ఉంచి బాలల భవిష్యత్తు పాడవకుండా చర్యలు తీసుకోవాలని అప్పారావు కోరారు. ఏదైనా సంఘటన వారి దృష్టికి వచ్చినప్పుడు వెంటనే సంబంధిత శాఖ వారు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమీషను ఆదేశించిందన్నారు. బాలలపై నేరాలు, అక్రమ రవాణా,




మాదక ద్రవ్యాల సరఫరా, బాల్య వివాహాల, బాలల వెట్టి చాకిరి ఇతర అంశాలపై, స్వచ్ఛంధ సంస్థలు మరియు ఇతర సంస్థల అధికారులతో, పాఠశాల & కళాశాలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కమీషన్ ఛైర్మన్ వివరించారు. గృహనిర్భందం వెట్టిచాకిరి చిన్నపిల్లలపై అకృత్యాలు, పాఠశాలలు కళాశాలలో బాలలను తీవ్రంగా కొట్టడం వంటి నేరాలు జరిగినప్పుడు బాలల హక్కుల కమీషన్ వెంటనే స్పందించి నేరం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి నిందితులపై కేసు నమోదు చేసి, జరిగిన సంఘటనపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి, చట్టపరమైనటువంటి చర్యలకు ఉపక్రమించినట్లు కమీషన్ ఛైర్మన్ అప్పారావు తెలిపారు.

క్రాఫ్ ఛైర్మన్ ఫాదర్ థామస్ కోషి మాట్లాడుతూ బాలలపై మాదక ద్రవ్యాల ప్రభావం, నివారణ అనే అంశంపై నిరంతరంగా అవగాహన మరియు నివారణ కార్యక్రమాలు చేపట్టడం అవసరమన్నారు. ఇటువంటి కార్యక్రమాలపై ప్రభుత్వ స్వచ్ఛంధ సంస్థల సమన్వయంతో చేపడితే తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తామని ఆయన అభిప్రాయపడ్డారు. బాలలు మాదక ద్రవ్యాలకు బానిస అవడం రోజు – రోజుకు పెరుగుతుందని దీనిపై వారి జీవితాలు ఛిన్నా భిన్నం అవ్వడమే కాకుండా సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. బాలలపై నేరాలు అరికట్టడం మరియు వారికి స్నేహపూర్వక వాతావరణం కల్పించి ఉజ్వలమైన భవిష్యత్తును చూపించే విషయంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఎప్పుడు ముందు ఉంటుందని ఫాదర్ కోషి తెలిపారు. యస్‌యల్ సిఎ ఛైర్‌పర్సన్ ఉమా రాజ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసైన పిల్లలు వాటి పరిణామాలు భవిష్యత్తులో తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బానిసలైనటువంటి పిల్లల తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని వివరించారు.

విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి మానసిక వైద్య నిపుణులు ప్రో. డి. విజయలక్ష్మీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటుపడిన పిల్లలను కౌన్సిలింగ్ ద్వారా అలవాట్లు మాన్పించవచ్చని ఆమె అన్నారు. క్రాఫ్ స్టేట్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి మాట్లాడుతూ పిల్లలను మత్తు పదార్థాల నుండి ఇతర చెడు అలవాట్ల నుండి విముక్తి చేయడానికి గ్రామస్థాయిలో మహిళా పోలీసుల ద్వారా బాధిత పిల్లలను గుర్తించి అలాగే వారికి సత్వర వైద్య సహాయం అవగాహన కౌన్సిలింగ్ ఇప్పించడం ద్వారా సమస్యకు పరిష్కారం చూపవచ్చు అన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాలు రవాణా చేసి పిల్లలకు సరఫరా చేసే వారికి కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటే మంచి సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని అని ఫ్రాన్సిస్ తంబి అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమీషన్ సభ్యులు డాక్టర్ జె. రాజేంద్ర ప్రసాద్, జి. సీతారాం, బి. పద్మావతి, యం. లక్ష్మీదేవి, బిబిఎ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దనుంజయ్ తింగల్, ఎపి ప్రొ చైల్డ్ గ్రూప్ కన్వీనర్ డి. రోషన్ కుమార్, సిఐడి, ఎహెచ్‌టియు దిశా మహిళ, మహిళా పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి అధికారులు వివిధ జిల్లాల నుండి హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో చర్చించిన అంశాలను ప్రభుత్వానికి బాలల హక్కుల కమీషన్ మరియు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఒక నివేధిక సమర్పించనున్నట్లు ఫాదర్ థామస్ కోషి తెలియజేశారు.

# బాలల స్నేహగ్రామాలలో జాతీయ బాలికల దినోత్సవం

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలో గల 7 బాలల స్నేహ గ్రామాలు అయిన అడవినెక్కలం, నెక్కలం



గొల్లగూడెం, రాజవరం, కనసానపల్లి, పోతవరప్పాడు, సింహాద్రి అప్పారావు పేట, వడ్లమాను గ్రామాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలలందరికి సమాన హక్కులు అందించాలి! అనే గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింహాద్రి అప్పారావు పేట గ్రామ సెక్రటరీ ప్రియ కుమార్ మాట్లాడుతూ బాల బాలికలపై వివక్ష నిర్మూలించాలన్నారు. బాలబాలికలకు సమాన హక్కులు ఉండాలన్నారు. బాలికపై జరుగు వివిధ రకాల దోపిడీలు వ్యతిరేకిస్తూ బాలికలపై వివక్ష నిర్మూలించాలి అని ఈ జాతీయ బాలిక దినోత్సవం జనవరి 24 జరుపుకుంటున్నాము అని ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల విషయంలో వివక్షత చూపకూడదని ఆడపిల్లలను ఒకలాగ, మగపిల్లలను ఒకలాగా వ్యత్యాసం చూపకుండా ఇద్దరిని సమానంగా చదివించాలి అని తెలిపారు.

కనసానపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ఎ. రమణ గోపత్రికను ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి గ్రామ ఉపాధ్యాయులు, మహిళ కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ గ్రామంలోని బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి మంచి ఉన్నత స్థానాలను అంది పుచ్చుకోవాలని బాల బాలికలు మంచి ఆలోచనలు కలిగి ఉండి బాలబాలికలు ఇద్దరు సమానమే అనే భావంతో అన్ని రంగాలలో ముందుకు వెళ్ళాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవిష్కరించిన గోడపత్రికలను గ్రామంలో ప్రధాన సెంటర్‌లో బడి దగ్గర, అంగన్‌వాడీ సెంటర్‌లో అంటించటం వలన ప్రజలకు ముఖ్యంగా తల్లిదండ్రులలో ఆలోచన వస్తుందని తెలిపారు.



# లింగ సమానత్వంపై శిక్షణా కార్యక్రమాలు

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గోపవరపు గూడెం, కొండపావులూరు, పురుషోత్తంపట్నం, ముస్తాబాద్, సావర గూడెం, సూరంపల్లి, మాదలవారి గూడెం గ్రామాలలో ఎన్టీఆర్ జిల్లా, విజయవాడలోని వైయస్సార్ కాలనీ అర్బన్ వార్డు నందు మరియు ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని అడవినెక్కలం, నెక్కలం గొల్లగూడెం, కనసనపల్లి, పోతరవప్పాడు, రాజవరం, సింహాద్రి అప్పారావు పేట, వడ్లమాను చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో బాలల హక్కులు మరియు ఉద్భవిస్తున్న సమస్యలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.




ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సెక్టర్ సూపర్వైజర్ సిహెచ్ నాగ పద్మావతి మాట్లాడుతూ బాల బాలికలు అందరూ సమాన హక్కులు కలిగి ఉండాలంటే కుటుంబము, పాఠశాల, సమాజం, తోడ్పాటు చాలా అవసరం అని ప్రతి ఒక్కరూ బాలల హక్కుల రక్షణకై పనిచేయాలని అప్పుడు మాత్రమే బాలల వారి హక్కులు వారు పొందుకోవడానికి అవకాశాలు ఉంటాయని, లింగ సమానత్వం ఎక్కడైతే సాధ్యపడుతుందో అక్కడ బాల్య వివాహల నిర్మూలన కూడా సాధ్యమవుతుందని, సామాజిక కట్టుబాటులు, మతకట్టుబాటలు తొలగించి సమాన అవకాశాలు కల్పించాలని, ఎక్కడైనా బాలల హక్కులకు భంగంవాటిలినట్లయితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 181 మహిళా హెల్ప్‌లైన్, 100 పోలీసు వారికి ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు.




ఈ కార్యక్రమంలో 7 బాలలు స్నేహగ్రామాలు సర్పంచ్‌లు, మహిళ కార్యదర్శులు, పంచాయితీ సెక్రటరీలు, బాలలు, గ్రామ పెద్దలు, క్రాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల సమస్యలపై గుంటూరు జిల్లాలో గ్రూప్ ట్రైనింగ్




గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం కొప్పురావూరు, అనుమర్లపూడి గ్రామాలలో మరియు చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో, తెనాలి మండలం, హాఫ్ పేట గ్రామంలో, తుళ్ళూరు మండలం నెక్కల్లు, బోరుపాలెం గ్రామాలలో తాడికొండ మండలం లచ్చన్న గుడిపూడి గ్రామంలో మరియు గుంటూరు 21వ డివిజన్ పరిధిలో కొండవెంకటప్పయ్య కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో బాలల హక్కుల మరియు ఉద్భవిస్తున్న సమస్యలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో బచ్‌పన్ బచావో ఆందోళన్ రాష్ట్ర సమన్వయకర్త జి. తిరుపతిరావు మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అన్ని రకాల వివక్షతను నిర్మూలించాలని, బాలల అక్రమ రవాణా, దోపిడి, బాల్య వివాహాలు, ఖచ్చితమైన కుటుంబ విద్యను పొందటం పై వివక్షతను తొలగించడం, మగవారితో సమానంగా బాలికలకు హక్కులను కల్పించడం అన్ని రంగాల్లో బాలికలు అభివృద్ధి చెందే విధంగా చేయటం మనందరి బాధ్యతని, సమాజంలో, కుటుంబాలలో బాలికలపై జరుగుతున్న జెండర్ అసమానతులను, సామాజిక కట్టుబాటులు, మతకట్టుబాటులు తొలగించి సమాన అవకాశాలు కల్పించాలని, అప్పుడు మాత్రమే కుటుంబాలు అభివృద్ధి సాధిస్తాయని, బాలలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు 1098 చైల్డ్‌లైను, 181 మహిళా హెల్ప్‌లైను, 100 పోలీసు వారికి ఫోను చేసి తెలియజేయాలని సూచించారు.




నల్లపాడు ఐసిడియస్ ప్రాజెక్టు వడ్లమూడి సెక్టార్ సూపర్‌వైజర్ ఎ. నాగమణి మాట్లాడుతూ బాలల హక్కుల గురించి అందరూ తెలుసుకోవాలని, బాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు అందరం కలిసి పనిచేద్దామని, బాలల పట్ల ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే ధైర్యంగా దగ్గరలో ఉన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, బాగా నమ్మకమైన వారికి తెలియజేయాలని, బాలల ఆత్మవిశ్వాసం, సరైన లక్ష్యసాధన, సమయపాలన పెంపొందించుకొనుట లాంటి జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్–1 ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ ఐ. శైలజ మాట్లాడుతూ బాలలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నేటి సమాజంలో బాలలపై లింగ పరమైన వివక్ష ఎక్కువ జరుగుతుందని, కుటుంబాలలో, సమాజంలో సమాన అవకాశాలు ఇస్తూ, అబ్బాయి, అమ్మాయిలను సమానంగా చూడాలని, చిన్నప్పటి నుంచి బాలలకు మంచి విలువలు నేర్పాలని, బాలికలపై రకరకాల వివక్ష జరుగుతుందని, వాటిని నిర్మూలించడానికి అందరం ఒక అడుగు ముందుకేసి బాలల హక్కుల కోసం పనిచేద్దామని, బాలలందరినీ కుటుంబాలలో, సమాజంలో మరియు పాఠశాలలో సమానంగా చూడాలని ఎలాంటి కుల, మత, లింగ బేధాలు లేకుండా మరియు ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు.

# గుంటూరు బాలల స్నేహగ్రామాలలో జాతీయ బాలికల దినోత్సవం




గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం ఉప్పలపాడు, కొప్పురావూరు, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి గ్రామాలలో మరియు చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో, తెనాలి మండలం హాఫ్ పేట గ్రామంలో, తుళ్ళూరు మండలం నెక్కల్లు, వడ్డమాను, అనంతవరం, బోరుపాలెం, తాడికొండ మండలం కంతేరు, నిడుముక్కల, లచ్చన్నగుడిపూడి గ్రామాల్లో మరియు గుంటూరు 21వ డివిజన్ పరిధిలోని కొండవెంకటప్పయ్య కాలనీ మరియు కృష్ణబాబు కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండలం ప్రజాపరిషత్ అధ్యక్షులు కోకిలిగడ్డ సాహితి కిరణ్ మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి అవగాహన పెంపొందించడానికి మరియు వారి విద్య, ఆరోగ్యం మరియు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి, భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఈ దినోత్సవాన్ని తొలిసారిగా 2008లో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రారంభించింది అని వివిధ స్థాయిలలో సమాజంలో బాలికలు మరియు మహిళలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రారంభించబడిందని, బాలికలపై జరుగుతున్న అన్ని రకాల వివక్షతలను నిర్మూలించాలని, బాలల అక్రమ రవాణా, దోపిడీ, బాల్య వివాహాలు, ఖచ్చితమైన కుటుంబ విద్యను పొందటంపై వివక్షతను తొలగించడం, మగవారితో సమానంగా బాలికలకు హక్కులను కల్పించడం, బాల్యంలో బాల బాలికలిద్దరికీ సమానంగా ఇంటి పనులు నేర్పించాలని, బాల బాలికలిద్దరికి సమాన హక్కులు అందించాలని, కుంటుంబాలు, సమాజం మరియు దేశ అభివృద్ధి చెందానికి మహిళా సాధికారత అవసరమని తెలియజేశారు.

గుంటూరు అర్బన్ ఐసిడిఎస్–13 ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ యం. సుబ్బమ్మ మాట్లాడుతూ బాలలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నేటి సమాజంలో బాలలపై లింగ పరమైన వివక్ష ఎక్కువ జరుగుతుందని, కుటుంబాలలో, సమాజంలో సమాన అవకాశాలు ఇస్తూ, అబ్బాయి, అమ్మాయిలను సమానంగా చూడాలని, చిన్నప్పటి నుంచి బాలలకు మంచి విలువలు నేర్పాలని, బాలికలపై రకరకాల వివక్ష జరుగుతుందని, వాటిని నిర్మూలించడానికి అందరం ఒక అడుగు ముందుకేసి బాలల హక్కుల కోసం పనిచేద్దామని, బాలలందరినీ కుటుంబాలలో, సమాజంలో మరియు పాఠశాలలో సమానంగా చూడాలని ఎలాంటి కుల, మత, లింగ బేధాలు లేకుండా మరియు ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు.

కె.యస్.ఆర్.టి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల హెచ్.యం. పి. రాంబాబు మాట్లాడుతూ బాలలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కుటుంబాలలో సమాన అవకాశాలు ఇస్తూ అబ్బాయి, అమ్మాయిలను సమానంగా చూడాలని, చిన్నప్పటి నుంచి పిల్లలకు విలువలు నేర్పాలని మన గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత మనపై ఉందని, బాలికలపై రకరకాల వివక్ష జరుగుతుందని, వాటిని నిర్మూలించడానికి అందరం ఒక అడుగు ముందుకేసి బాలల హక్కుల గురించి పనిచేద్దామని పిలుపునిచ్చారు. హాఫ్‌పేట గ్రామ సర్పంచ్ తలమల యర్రయ్య మాట్లాడుతూ బాలల హక్కుల గురించి అందరికి అవగాహన అవసరమని, బాలలపై కుటుంబాలలో, సమాజంలో అనేక రకాల వివక్ష, వేధింపులు జరుగుతున్నాయని వాటిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని, వివాహం చేయాలంటే అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని, బాల్య వివాహం జరుగుతున్న తరుణంలో మీరు వివాహ నిషేద అధికారులకు తెలియజేయాలని సూచించారు.




ఉప్పలపాడు గ్రామం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు యం. నాగేశ్వరరావు మాట్లాడుతూ మన గ్రామంలో ఈ రోజు జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించుకోవడం వలన బాలలపై జరిగే వివక్ష, అలాగే బాలికల హక్కులు గురించి తెలుసుకుంటారని, మహిళ, పురుషుడు మరియు బాలుడు, బాలిక అనే తేడా లేకుండా సమాన అవకాశాలు కల్పించాలని, కుల కట్టుబాట్లు, మత కట్టుబాట్లు ఆడపిల్లల ఎదుగుదలకు అటంకాలని, బాలికల అభివృద్ధి, హక్కుల కోసం పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని కోరారు. కొప్పురావూరు గ్రామ సర్పంచ్ అలా సాంబశివరావు మాట్లాడుతూ బాలలను సమానంగా చూస్తూ, సమాన అవకాశాలు కల్పించాలని, బాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు అందరం కలిసి పని చేద్దామని, బాలల పట్ల ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే ధైర్యంగా దగ్గరలో ఉన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, బాగా నమ్మకమైన వారికి తెలియజేయాలని, బాలలు ఆత్మవిశ్వాసం సరైన లక్ష్యసాధన, సమయపాలన పెంపొందించుకొనుట లాంటి జీవననైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కొప్పురావూరు గ్రామ సర్పంచ్ అలా సాంబశివరావు, తంగెళ్లమూడి గ్రామ సర్పంచ్ జె. కిషోర్‌బాబు, అనుమర్లపూడి గ్రామ సర్పంచ్ సుభాషిణి పాములు, శేకూరు గ్రామ సర్పంచ్ మాతంగా శ్యామల, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి. వెంకయ్య, జయరాజు, స్రవంతి, మాధవి, శ్రావణి, గాయత్రి, శాంత కుమారి, షబానా, సుకన్య, సుమలత, ప్రియాంక, పల్లవి, సామ్రాజ్యం, పాల్ ప్రియాంక, ఆదిలక్ష్మి మరియు సచివాలయం సిబ్బంది, డ్వాక్రా సభ్యులు, గ్రామ పెద్దలు, హైస్కూల్ సిబ్బంది, పి.యం.సి. సభ్యులు, పంచాయతీ వార్డు మెంబర్ మరియు బాలల పంచాయితీ బాలలు పాల్గొన్నారు.

# ఏలూరు బాలల స్నేహగ్రామాలలో జాతీయ బాలికల దినోత్సవం




ఏలూరు జిల్లా, పెదవేగి, పెదపాడు, ఏలూరు మండలం 8 బాలల స్నేహగ్రామాలైన అమ్మపాలెం, భోగాపురం, కొప్పాక, వంగూరు, వేగవరం, చొదిమెళ్ళ, శ్రీవ్రం, పాతముప్పర్రు గ్రామాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

జాతీయ బాలికా దిన్సోవం సందర్భంగా బాలలందరికి సమాన హక్కులు అందించాలి! అనే గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చొదిమెళ్ళ స్కూల్ హెచ్.ఎం. డి. రవికుమార్ మాట్లాడుతూ బాల బాలికలు ఇద్దరూ సమాన అవకాశాలు కలిగి ఉన్నత చదువులు చదువుకుని అభివృద్ధి చెందాలని వివరించారు. బాలికలు పదవ తరగతిలో చదువు ఆపకుండా ఉన్నత చదువు చదవాలని సూచించారు.




అమ్మపాలెం గ్రామంలో పాల్గొన్న వార్డు మెంబర్ జి. మహిత మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని వారిపై జరుగుతున్న వివిధ రకాల దోపిడీలను వ్యతిరేకిస్తూ బాలికలపై వివక్ష నిర్మూలించాలని ఈ జాతీయ బాలికా దినోత్సవం జనవరి 24 జరుపుకుంటున్నాము అని తెలియజేశారు. కొప్పాక గ్రామంలో జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కొప్పాక గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జి. రాజేష్ బాబు మాట్లాడుతూ బాలికల చదువుకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహక పథకాలను అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకుని బాలికలు ఉన్నత చదువులు చదివి మంచి మంచి ఉద్యోగాలు సంపాదించి స్థిరపడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రమాదేవి, దుర్గ, ఎ.ఎన్.ఎమ్. దమయంతి, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వంగూరు గ్రామ సర్పంచ్ జి. రూతు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి బాలికా చదువుకొనే లక్ష్యంతో వారి విద్యాభివృద్ధికి



అనేక ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తుందన్నారు. అనంతరం గ్రామస్తులతో పోస్టర్‌ను ఆవిష్కరించి గ్రామంలో ప్రధాన కూడలిలో అంటించడం జరిగింది. శ్రీపర్రు గ్రామ జెడ్.పి.టి.సి మాడల కొండలరావు మాట్లాడుతూ గ్రామంలో సమస్యలతో గాని, కుటుంబంలో తల్లి కాని తండ్రి కాని లేక ఇబ్బంది పడుతున్న పిల్లలను గుర్తించి వారికి తగిన సలహాలు సూచనలు చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రభుత్వం నుండి వారికి అందేటటువంటి పథకాలను వర్తింపజేయాలని వివరించారు. బాల బాలికలు ఇద్దరు సమానంగా చదువుకోవాలి, చదువుకున్నప్పటి నుండే లక్ష్యం ఎంచుకుని చదవాలని ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని సూచించారు.

పాతముప్పర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గ్రామ పెద్ద జి. ఏసుపాదం గారు మాట్లాడుతూ గ్రామంలో ఏ ఒక్క బాలికా చదువుకోకుండా ఉండరాదని, అందరూ చదువుకొని అభివృద్ధి చెందాలి, తమ కాళ్ళపై వారు నిలబడాలి. ఎటువంటి సమస్య ఎదురయిన ఎదుర్కొని ముందుకు సాగాలి అని పిరికి వాళ్ళలా ఉండరాదు ధైర్యంగా ముందుకు వెళ్ళాలి అని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న భోగాపురం గ్రామ వార్డు మెంబర్ డి. జోజి మాట్లాడుతూ ప్రస్తుతం బాలికలను సద్వినియోగం చేసుకుంటున్నారు అలాగే అదే స్ఫూర్తితో ముందుకు సాగాలి అభివృద్ధి చెందాలని సూచించారు.




వేగవరం గ్రామంలో పాల్గొన్న అంగన్‌వాడి టీచర్ ఎస్. నయోమి మాట్లాడుతూ బాల బాలికలు ఇద్దరు సమానమే అనే భావనను మనము కుటుంబం నుండే నేర్పించాలి. ఇంట్లో ఇద్దరు ఉంటే ఇద్దరికి సమానంగా చదువు, పనులు సమానంగా చెప్పి చేయిస్తేనే వారు పెద్దయిన తరువాత అదే విధంగా చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో గ్రామంలోని మహిళా సంరక్షణ కార్యదర్శి, అంగన్‌వాడి టీచర్, ఆశా వర్కర్, గ్రామ పెద్దలు, సర్పంచ్, వాలంటీర్లు మరియు క్రాఫ్ కో–ఆర్డినేటర్ మరియు సి.ఆర్.ఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు.

# బాలలపై ఉద్భవిస్తున్న సమస్యలపై శిక్షణా కార్యక్రమము




ఏలూరు జిల్లాలోని 4 మండలాలు, ఏలూరు, పెదపాడు, దెందులూరు, పెదవేగి మండలం 15 బాలల స్నేహ గ్రామాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ వారి ఆధ్వర్యంలో గ్రామాలలో 50 మంది సభ్యులకు బాల బాలికలద్దరికి సమాన హక్కులు కల్పిద్దాం అని బాలలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించుట జరిగింది. లింగసమానత్వం, వ్యక్తుల సమానత్వం లేదా, లింగాల సమానత్వం అని కూడా పిలుస్తారు.

పెదవేగి మండలం, వంగూరు గ్రామంలో బాలలపై ఉద్భవిస్తున్న సమస్యలపై శిక్షణా కార్యక్రమము నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సామాజిక కార్యకర్త ఆర్.వి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ ఆడ, మగ అనే లింగ బేధం లేకుండా మరియు బాలబాలికలకు సమానమైన అవకాశాలకు, సౌలభ్యం కల్పించి విభిన్న రంగాలలో అభివృద్ధిని కల్పించాలని తల్లిదండ్రులు తెలుసుకుని అన్ని విషయాలలో బాలలిద్దరికి సమానత్వం కల్పించాలని వివరించారు. గ్రామ సర్పంచ్ చేలి రూతు మాట్లాడుతూ బాలికలు మరియు అబ్బాయిలు ఒకే హక్కును కలిగి ఉండాలి వనరులు, అవకాశాలు, రక్షణను అనుభవించి సమానత్వంతో జీవించాలి. బాలల తల్లితండ్రులు ఆలోచన విధానాన్ని మార్చుకుని బాలికను, బాలుడిని హక్కులతో బలంగా ముడిపడే విధంగా వారికి అవకాశాలను కల్పించాలని వివరించారు.




దెందులూరు మండలం, వేగవరం గ్రామంలోని కమ్యూనిటీ సెంటర్ నందు బాలలపై ఉద్భవిస్తున్న సమస్యలపై శిక్షణా కార్యక్రమము నిర్వహించ బాలబాలికలకు అవగాహన కల్పించుట జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రిసోర్స్ పర్సన్ ఆర్.వి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ లింగ వివక్షత అనేది లింగంతో సంబంధం లేకుండా విభిన్న

ప్రవర్తనలు, ఆకాంక్షలు మరియు అవసరాలకు సమానంగా అంచనావేసే స్థితి అని అందరు తెలుసుకోవాలి. లింగ సమానత్వం అనేది కేవలం సమాన స్థాయి కంటే ఎక్కువ. మనం ఆడ, మగ అనే భేదం లేకుండా ఇద్దరికి ఎప్పుడైతే సమాన హక్కులను, సమాన అవకాశాలను అందిస్తామో ఆరోజు ఆ వ్యక్తి, ఆ కుటుంబం, వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని వివరించారు. గ్రామసర్పంచ్ కె. నాగమల్లేశ్వరమ్మ మాట్లాడుతూ నేటి సమాజంలో లింగ వివక్షతపై తల్లితండ్రులకు అవగాహన చాలా అవసరం బాలికలకు చదువులో వ్యత్యాసం అభివృద్ధిలో వ్యత్యాసం చూపించడం, ఆడపిల్లలను హింసకు గురిచేయడం, భ్రూణహత్యలు చేయడం, బాలురు కంటే బాలికలను నిరక్షరాస్యులుగా చేయడం వలన బాలికలు అభివృద్ధిని కోల్పోతున్నారు. నిర్ణయాలు తీసుకునే అవకాశాలను కోల్పోతున్నారు. కాబట్టి ప్రతి కుటుంబం అసమానతలను వీడి మంచి ఆలోచనలతో బాలబాలికలను సమానంగా చదివించి వారి హక్కులను వారికి అందించవలసిన రక్షణ వారికి అందించేందుకు తోడ్పడాలని సూచించారు.




ఏలూరు మండలం, చొదిమెళ్ళ వార్డు ఏరియాలోని కమ్యూనిటీ సెంటర్ నందు బాలలపై ఉద్భవిస్తున్న సమస్యలపై 50 మంది సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి విచ్చేసిన సామాజిక కార్యకర్త ఆర్.వి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలబాలికలిద్దరికి సమాన హక్కులను కల్పించేందుకు అందరూ కృషి, సహకారం అవసరమని వివరించారు. కార్పొరేటర్ బి. విజయకుమార్ మాట్లాడుతూ మా ఏరియాలో బాలబాలికల సమానత్వంపై అవగాహన కల్పించడం వలన తల్లిదండ్రులు తెలుసుకుని బాలలిద్దరిని సమానంగా చదివించి వారికి భవిష్యత్‌ను అందించాలని వివరించారు. ఆడపిల్లలు ప్రస్తుత రోజుల్లో అన్ని రంగాలలో ముందుంటున్నారని, విద్యా, వైద్య, వ్యాపారం, రాజకీయ రంగాలలో విజయం సాధిస్తున్నారని ఆడపిల్లలను చిన్న చూపు చూడకుండా వారికి ప్రోత్సహాన్ని ఇస్తూ వారిని చదివించాలని వివరించారు.

పెదపాడు మండలం, పాతముప్పర్రు గ్రామంలోని కమ్యూనిటీ సెంటర్ నందు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి ఆధ్వర్యంలో బాలలపై ఉద్భవిస్తున్న సమస్యలపై శిక్షణా కార్యక్రమము నిర్వహించినాము. ఈ కార్యక్రమమునకు విచ్చేసిన ఆర్.వి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ బాలబాలికలిద్దరిని సమానంగా చూడటం, ఇద్దరిని సమానంగా చదివించడం వలన కుటుంబంలో ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందుతారని వివరించారు. ప్రతి తల్లిదండ్రులు బాలలను వివక్షతకు గురికాకుండా చూడాలని వారిని ఉన్నత చదువులు చదివించాలని వివరించారు.

ఈ కార్యక్రమములో అంగన్‌వాడీ కార్యకర్తలు, యం. రంగమ్మ, జి. దుర్గమ్మ గ్రామ పెద్దలు, మహిళలు, బాల పంచాయితీ బాలలు పాల్గొన్నారు.

# జిల్లా ఫోరమ్స్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం-2023

## జనచేతన :



జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జన చేతన ఆధ్వర్యంలో మంగళవారం పాలకొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో జన చేతన కార్యదర్శి మరియు ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ రిజనల్ కన్వీనర్ డాక్టర్ బి. శిశుభూషన్ చౌదరి మాట్లాడుతూ 2008 నుండి కేంద్ర మాత శిశు అభివృద్ధి శాఖ జనవరి 24ని జాతీయ బాలిక దినోత్సవంగా గుర్తించి దేశవ్యాప్తంగా బాలికలు, మహిళల పట్ల జరుగుతున్న వివక్షత పట్ల, వివిధ రకాల చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాల విద్య బాలల చట్టాలైన బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాల్య హక్కు, దిశ బాలల న్యాయ చట్టం మరియు గ్రామస్థాయి బాలల రక్షణ కమిటీ (విసిపిస్) చైల్డ్ క్యాబినెట్ బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయ మండలి, బాల హక్కులపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం క్రాఫ్ – ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ రూపొందించిన గోపపత్రిక ఆవిష్కరించడంతో పాటు పాఠశాల బాలికలకు చైల్డ్ రైట్స్ పై క్విజ్ నిర్వహించడం జరిగింది. వారం రోజులపాటు విద్యా సంస్థలు, సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణంలో గోడ పత్రికలు అతికిస్తూ చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రేణుకదేవి మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న వివక్షత, హింసలు ఎదుర్కొవాలంటే ముందుగా మీలో చైతన్యం, పరిజ్ఞానం రావాలని బాలికలనుద్దేశించి హితవు పిలికారు. కార్యక్రమంలో సహఉపాధ్యాయులు వి. భాస్కరరావు, లత, పి. కామేశ్వరి, ప్రభావతి, కృష్ణకుమారి, సుగుణ కుమారి, రామా కుమారి, శ్రీదేవి, రత్నం, ఉష మరియు జననేత కో–ఆర్డినేటర్ యం. సరస్వతి, పాఠశాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మార్గదర్శి :




బాలికలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని వారు ఎందులో కూడా తక్కువ కాదని ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. తామాడ గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, ఉచిత విద్య, నిర్బంధహక్కు, పోక్సో చట్టాలపై బాలకలకు అప్పారావు వివరించారు. నేటి సమాజంలో బాలికలపై జరుగుతున్న సంఘటనలు తెలియజేసి జాగ్రత్తగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు.

మహిళలు అంతరిక్షానికి కూడా వెళుతున్నారని, ఏ విషయంలో కూడా వారు తక్కువ కాదన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బాలికలు నడుచుకోవాలన్నారు. భయాన్ని విడిచిపెడితే భవిష్యత్తు అందంగా ఉంటుందన్నారు. ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. బాలికల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తోందని... వాటిని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి కేవీ రమణ, ఐసీడీఎస్ పీవో ఝాన్సీరాం, పీవో మల్లేశ్వరరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. డేనియల్, ఎంఈవో ఎల్. ఈశ్వరరావు, మహిళా మార్గదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలికలను చదువులో ప్రోత్సహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి. యశోద అన్నారు. బాలికా దినోత్సవం సందర్భంగా బొంతలకోడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికా విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై బాలికలు దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి. ఆనందరావు, వైద్య ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ధర్మవరం శాఖ గ్రంథాలయంలో బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలికల సంరక్షణ హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లపై ప్రత్యేక దృష్టిని సారించే విధంగా ప్రభుత్వం నేషనల్ గరల్స్ డెవలప్‌మెంట్ మిషన్ పేరుతో కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. డిబేటింగ్ పోటీల్లో గెలుపొందిన ఎం. యామిని, ఎ. లాస్య, ఎస్. షర్మిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు బి. సూర్యనారాయణ, స్కూల్ కరస్పాండెంట్ జయరాం, ప్రిన్సిపాల్ ఆర్. ఇందుమతి, ఉపాధ్యాయులు వై. రమేష్, ఎం. అరుణ, రజని, డి. ఉషారాణి, పద్మ పాల్గొన్నారు.

బాలికలు ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని వెంకటాపురం హైస్కూల్ హెచ్‌ఎం ఎం. అరుణకుమారి అన్నారు. ఇండియా లిటరసీ ప్రాజెక్టు సహకారంతో వైసీబీ ఆధ్వర్యంలో స్కూల్ రెడీనెస్, బాలవికాస్ కార్యక్రమంలో భాగంగా హైస్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. బాలికలకు వకృత్వ, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బొంతు ఎల్లంనాయుడు, వావిళ్ల రామారావు, ఇండియా లిటరసీ ప్రాజెక్టు కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎస్. కల్పన్, చైల్డ్ లైన్ టీమ్ సభ్యురాలు డి. మౌనిక, పి. సాయిలక్ష్మీ పాల్గొన్నారు. బాలికలు చక్కగా చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆర్గనైజర్ ఎ. రమణమూర్తి, చైల్డ్ లైన్ టీమ్ సభ్యులు డి. మౌనిక, పి. సాయిలక్ష్మీ అన్నారు. లంకపేట హైస్కూల్ బాలికా దినోత్సవం సందర్భంగా యూత్‌క్లబ్ బెజ్జిపురం ఆధ్వర్యంలో స్కూల్ రడీనెస్, బాల వికాస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. బాలికలకు వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు బి. జయదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాలికల హక్కులను వినియోగించుకోవాలని స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయం ప్రత్యేకాధికారిణి ఉషారత్నకుమారి అన్నారు. బాలికా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. బాలికల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. బాలికా విద్యతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. విద్యార్థినకులు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## విజయనగరం జిల్లా ప్రో చైల్డ్ గ్రూప్ :

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం ప్రత్యేకంగా రూపొందించిన వాల్ పోస్టర్‌ను దిశ మహిళా పోలీసు స్టేషనులో జనవరి 24న డిఎస్పీ ఎం. వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలికల రక్షణ, భద్రతకు పోలీసుశాఖ ఎన్నో చర్యలు చేపడుతున్నదన్నారు. ఆడపిల్లల



పట్ల తల్లిదండ్రులు వివక్ష చూపొద్దని, ఇరువురిని సమాన దృష్టితో చూడాలని, మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలకు కూడా అవకాశాలు కల్పించి, ప్రేమను పంచాలన్నారు. దురదృష్టవసాత్తు నేడు చాలామంది తల్లిదండ్రులు తమకు పుట్టబోయే బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే అబార్షన్స్‌కు ఉపక్రమిస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలు అనాలోచితమైన, అనాగరిక చర్యలన్నారు. మారుతున్న కాలంతోపాటు మనం మారాలని, ఆడపిల్లల పట్ల వివక్షకు స్వస్తి పలకాలన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం... ఎదగానిద్దాం... చదవనిద్దాం... అని డిఎస్పీ ఎం. వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపు నిచ్చారు.

జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం చైర్మన్ పెంకి చిట్టిబాటు మాట్లాడుతూ – ఆడపిల్లలను బ్రతకనివ్వడం ద్వారానే సమాజం వృద్ధి చెందుతుందన్నారు. ఈ సృష్టికి మూలమైన స్త్రీలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలురతో పాటు బాలికలకు కూడా సమాన హక్కులున్నాయన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. బాలికలు హక్కులు, రక్షణకు, భద్రతకు విఘాతం కలిగినపుడు అందుకు బాధ్యులైన వారిపై న్యాయపరమైన చర్యలు చేపట్టేందుకు చట్టాలు కూడా అమలులో ఉన్నాయన్నారు. బాలికలు రక్షణ పొందే హక్కుల్లో భాగంగా బాల్య వివాహాలను, వారిపై లైంగిక వేధింపులను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందన్నారు. జిల్లా చైల్డ్ రైట్స్ ఫోనం ప్రత్యేకంగా రూపొందించిన వాల్ పోస్టర్‌ను దిశ డిఎస్పీ ఎం. వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం చైర్మన్ పి. చిట్టిబాబు, దిశ మహిళా పిఎస్ ఎస్ఐలు కే.టి.ఆర్. లక్ష్మీ, కె.వి. నరసింహారావు, మోంట్ ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ కో–ఆర్డినేటర్ కె. వలక్ష్మీ, సమాజ చైతన్య వేధిక ప్రతినిధి పీరుబండి సత్యవతి, జెమ్.జె. డైరెక్టర్ జొన్నాడ చిన్నారావు, విద్యాసాగర్, మహిళా సంఘాల ప్రతినిధులు చింత జ్యోతి, ఎస్. పార్వతి, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్, కేసలి సంస్థ ఆధ్వర్యంలో :



బాలికలు అన్ని విధాలుగా బాధించటానికి అనువుగా ఉంటారని అందుకే బాలికల హక్కులు పురోగతి కోసం సమాజంలో అందరూ కలసి పని చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్పెర్సన్ కేసలి అప్పారావు పిలుపు ఇచ్చారు. 24వ తేది జాతీయ బాలికల దినోత్సవము పురస్కరించుకొని "బాల బాలికలు ఇద్దరికి సమానంగా హక్కులు అందిద్దాం" అనే నినాదంతో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ రూపొందించిన గోడపత్రికను విడుదల చేశారు. బాలికలకు జీవించే హక్కు రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కులు ఐక్యరాజ్య సమితి ఇచ్చిందని అవి మనం వారికి

అందించాలని తెలియపరచారు. బాలికలను ఎవరయినా వేధింపులకు గురిచేస్తే రక్షణ యంత్రాంగాలు అయిన డైల్ 100, 181, 1098కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. సమాజంలో, బడిలో మరియు ఇంటిలో బాలికలు ను గురిచేసే వివక్ష రూపు మపాలని ముఖ్యముగా బాలికలు అందరు బడిలో ఉండేలా చూడాలని, బాలవర్ధకమైన ఆహారం అందించాలని, వారి ఆరోగ్య అవసరాలు తీర్చాలని తెలిపారు. బాలికలు పుట్టగానే ఒక పండగలా ప్రతి ఇంట్లో జరుపుకోవాలని, బాలికలను బాలురుతో సమానంగా చూడాలని పిలుపు ఇచ్చారు. బాలికలకు ఇంట్లో మరియు సమాజంలో భద్రమైన జీవించే వాతావరణాన్ని పెంపొందెలా మనం అందరం చేయాలని కోరారు. కోవిడ్ అనంతరం బాల్య వివాహాలు బాగా పెరిగిపోయాయియని వాటిని నివారించాలని, అయిన వినకపోతే రక్షణ యంత్రాగలు అయిన డైల్ 100, 181, 1098కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే బాల్య వివాహ నిషేద అధికారులకు తెలపవచ్చునని తెలిపారు. బాలికల సమస్యలను నేరుగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చు అని చైర్‌పర్సన్ కేసలి అప్పారావు సూచించారు.

## విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :



16వ జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్ విశాఖ ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యాన రూపొందించిన పోస్టర్‌ని జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఏజన్సీ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. ఎస్. శోభారాణి గారు వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యంలో బాలబాలికలిద్దరికి సమానంగా ఇంటిపనులు నేర్పించాలి, బాలబాలికలిద్దరికి సమానంగా హక్కులు అందించాలి అనే నినాదంతో ఉన్న కార్టూన్ల పోస్టర్ అర్థవంతంగా ఉందని, బాలికల పట్ల ఉన్న వివక్షను పొగొట్టడానికి ప్రతి ఒక్కరు మాట్లాడాలని ఆలోచించాలని, కళా రూపాల ద్వారా చైతన్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి. సంతోష్, చైతన్య స్రవంతి డైరెక్టర్ ఎం. మాలిని, ధరణి సంస్థ కార్యదర్శి బి. హరి, వాలంటీర్ సాయిలక్ష్మి, జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఏజన్సీ సిబ్బంది పాల్గొన్నారు.



## గోదావరి ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా "ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్, గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరమ్, రాజమండ్రి" వారు రూపొందించిన బాలబాలికలిద్దరికి సమాన హక్కులు అందించాలి' అనే గోడపత్రికను తూర్పు గోదావరి జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఎస్. అబ్రహాం గారు తమ

కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలను గౌరవించాలి, వారి అభిప్రాయాలు గౌరవించాలి. వారికి బాలురతో సమాన హక్కులు అందించాలని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో అవకాశాలు, పథకాలు అందిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఆడపిల్లల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులతో పాటు సమాజం బాధ్యత తీసుకోవాలని, ప్రతి బాలిక బాగా చదువుకుంటే బంగారు భవిష్యత్ ఉంటుందని, ప్రోత్సహిస్తున్న స్వచ్ఛంధ సంస్థలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరమ్ సభ్యులు టి. మార్టిన్ సుధాకర్, స్థానిక జాంపేట లూథరన్ హైస్కూల్, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హ్యూమణ్ రైట్స్ క్లబ్ డైరెక్టర్ శ్రీమతి బి. హెచ్. జెమిమా, క్లబ్ సభ్యులు చిట్టి, రాజి, బేబీ, లావణ్య, అక్షయ, పవిత్ర, మహిమ, శ్రీ ఎమ్. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పశ్చిమ గోదావరి జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :



ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, కలపర్రు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "జాతీయ బాలికా దినోత్సవం" ఘనంగా నిర్వహించి, క్రాఫ్ సంస్థ ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పిడి పద్మావతి మాట్లాడుతూ బాలికలంతా స్వేచ్ఛగా జీవిస్తూ తమ హక్కులను కాపాడుకుంటూ తమకు నచ్చిన రంగంలో అభివృద్ధి పొందేలా బాగా చదువుకుని రాణించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిఎం అండ్ హెఓ కే నాగేశ్వరరావు, డిఆర్‌డిఏ పీడీ విజయరాజు, డీసీపీఓ డాక్టర్ సిహెచ్ సూర్యచక్రవేణి, వార్డు సచివాలయాల సమన్వయకర్త టీఎన్ స్నేహాన్, కల్వరీ మినిస్ట్రీస్ డైరెక్టర్ మానుకొండ జాన్ ఇశ్రాయేలు, నవసమాజ్ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి బాల పాల్గొని మాట్లాడారు.

## గుంటూరు జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :



జాతీయ బాలికా దినోత్సవం ప్రోగ్రాం గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ హ్యూమన్ రైట్స్ ఇన్‌చార్జీ సిస్టర్ లతా ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. మంగళగిరి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ అంకమ్మరావు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలబాలికలందరికీ సమాన హక్కులు అందించాలని, బాల్యం నుండే ఇద్దర్ని సమానంగా చూడాలనే పోస్టర్స్‌ను రిలీజ్ చేయడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ పి. శిరోమణి మాట్లాడుతూ బాల్య

వివాహాలు అరికట్టాలని బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని తెలియజేశారు. కార్యక్రమంలో టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ పగడాల శిరోమణి, మహేష్ బాబు సిబ్బంది, బిఎన్‌ఆర్ స్కూల్ హెచ్‌ఎం ఏడుకొండలు సిబ్బంది అంగన్‌వాడీ టీచర్స్, సచివాలయం మహిళా పోలీస్ ఆత్మకూర్ చిల్డ్రన్స్ పార్లమెంట్ చిల్డ్రన్స్ సిబ్బంది, గుడ్‌షెఫర్డ్ కాన్వెంట్ కరుణాలయం ఇన్‌చార్జీ సిస్టర్ ఊర్మిళ, హ్యూమన్ రైట్స్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ కె. అనూష మంగళగిరి మండల కో–ఆర్డినేటర్ నేలటూరు నాగమణి, నాగలక్ష్మి కరుణాలయం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :




జాతీయ బాలిక దినోత్సవం జనవరి 2023 పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రో. చైల్డ్ గ్రూప్ మరియు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ బాలల సంక్షేమ కమిటీ (సి.డ్బ్ల్యూ.సి) వారి సహకారంతో గోడపత్రికను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి కే. శ్యాంబాబు గారు ఆవిష్కరణ చేసినారు. బాల్యంలో బాలబాలికలు ఇద్దరికి సమాన ఇంటి పనులు నేర్పించాలని, బాల బాలికలు ఇద్దరికి సమాన హక్కులు అందించాలని కోరారు. ఆడపిల్లని బ్రతకనిద్దాం! ఎదగనిద్దాం! చదివిద్దాం! అభివృద్ధి చేద్దాం! అనే ఆలోచన ప్రతి ఒక్కరికి ఉండాలని బాలికలకు సమాన అవకాశము ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ వేము. రామాంజనేయులు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సూపరిండెంట్ డి. రాణి, సురేష్, వీరాస్వామి, లాయర్లు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం :



జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని జాతీయ బాలిక దినోత్సవ గోడపత్రికను జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని ఐసీడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయంలో డైరెక్టర్ సౌజన్య చేతుల మీదుగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు ప్రాధాన్యతనిస్తూ గౌరవప్రదంగా విలువలతో కూడిన సాంప్రదాయబద్ధ జీవనం సాగిస్తునంన కుటుంబాలు అత్యున్నత స్థాయిలో ఉన్నట్లు చరిత్ర చెబుతుందన్నారు. అదేవిధంగా మహిళలను గౌరవించలేకపోవడమే కాకుండా వారిని కించపరిచే విధంగా చూస్తున్న కుటుంబాలు చిన్నాభిన్నమైన దాఖలాలు అనేక ఉన్నట్లుగా తెలుస్తుందన్నారు. బాలిక ఒక ఆలిగాను, తల్లిగాను కుటుంబాన్ని ఎంతో ఆదరణగా

చూసుకుంటుందని చెప్పేందుకు ప్రస్తుత మానవ మనుగడయే కారణం అని అన్నారు. ఆడపిల్లను ఆదిలోనే అంతం చేయకుండా లింగ బేధం లేకుండా నడుసుకుంటేనే రానున్న కాలంలో మహిళాభ్యుదయం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ ఐ. శ్రీనివాసరావు, జిల్లా ట్రాన్స్‌జెండర్ సి.బి. ఓ అధ్యక్షురాలు ఆర్. అలేఖ్య పాల్గొన్నారు.

## ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, ప్రగతి ఆధ్వర్యంలో :



రేణిగుంట మండలం జడ్పీ హెచ్ఎస్ ఆర్ మల్లవరం పాఠశాల నందు ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓ శైలజ అధ్యక్షతన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు పాఠశాలలోని బాలికలను ఉద్దేశించి జాతీయ బాలిక దినోత్సవం గురించి తెలియజేశారు. బాలికలు ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉన్నారని బాలికల సంరక్షణ అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలు పథకాలు నిర్వహిస్తుందని అందరూ బాలికలు బాగా చదివి ఈ పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రగతి స్వచ్ఛంధ సేవా సంస్థ ఈ పాఠశాలలో చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం బ్రిడ్జ్ కోర్స్ నిర్వహిస్తున్న కే రాజేశ్వరి మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవంను ప్రతి సంవత్సరం 2008 నుంచి జనవరి 24 నిర్వహిస్తున్నారని సంస్థ ఆధ్వర్యంలో బాలిక అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. బాలిక విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. బాలికలకు బేటి బజావో బేటి పడావో కార్యక్రమంలో 100 శాతం బాలికలు చదువుకునేలా కేజీబీవీ వల్ల నిర్వహిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం బాలికల రక్షణ కోసం దిశా యాప్ మరియు బంగారు తల్లి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాలబాలికలు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనంతపురం ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, రెడ్స్ ఆధ్వర్యంలో :



జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి మండలం, వెంగలమ్మ చెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్స్ స్వచ్ఛంధ సంస్థ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల హక్కులు, బాలికల రక్షణ, బహిష్టు పరిశుభ్రత మరియు బేటి బచావో బేటి పడావో గురించి విద్యార్థులకు

అవగాహన కల్పించాము. అనంతరం క్రాఫ్ ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ రూపొందించిన వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు.

## కర్నూలు జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :




జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూల్ జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరమ్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన జాతీయ బాలికల దినోత్సవ పోస్టర్‌ను స్థానిక కర్నూలు జిల్లా కలెక్టర్ గౌ॥ శ్రీ కోటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ సునాయనా ఆడిటోరియం నందు పోస్టర్‌ను విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా గౌ॥ కలెక్టర్ గారు మాట్లాడుతూ బాలికలను బాగా చదివించాలి వారి పట్ల ఏలాంటి వివక్షత చూపకూడదు, బాల్య వివాహాలు చేయకూడదు, వారు ఎంత వరకు చదువుకుంటే అంత వరకు చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, పీడీ శ్రీశిశు సంక్షేమ శాఖ వారు ఎయం. కుమారి గారు, ఆర్‌డిఓ మరియు కర్నూలు జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరమ్ ప్రెసిడెంట్ కె. విజయరాజు, ఆంధ్రప్రదేశ్ ప్రొ చైల్డ్ రీజినల్ కన్వీనర్ బత్తుల చిన్నయ్య ఫోరమ్ సభ్యులు మద్దిలేటి గారు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు రక్షణ కల్పించాలి : ఏలూరు జిల్లా కలెక్టర్



ఆడపిల్లలకు తగిన రక్షణ కల్పించాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. 'బేటీ బచావో – బేటీ పడావో' అనే కార్యక్రమంపై కార్యశాలను కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లల జనన నిష్పత్తి పెంచడం, విద్యను ప్రోత్సహించడం ద్వారా ఏలూరు జిల్లాను ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రతి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ పరిధిలో జనన, మరణాలను నమోదు చేయలన్నారు. ఈ వివరాల ద్వారా ఆడపిల్లల నిష్పత్తిని గుర్తించాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాలికలు చదువు మానకుండా చూడాలని అన్నారు. బాలికల మనుగడకు ఎదురయ్యే ఎటువంటి ఆటంకాలనైనా నిరోధించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉజ్వల పథకం, వన్‌స్టాప్ కేంద్రం, నారీ ఆదాలత్, శక్తిసదన్ తదితర అంశాల గురించి మిషన్ శక్తి పరిపాలన కార్యక్రమం అధికారిణి నిర్మల వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం 'ఆడపిల్లను పుట్టనిద్దాం – రక్షిద్దాం – చదివిద్దాం' అంటూ ప్రతిజ్ఞ చేయించారు. నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జడ్పీ సీఈవో రవికుమార్, డీఎం, హెచ్‌వో డాక్టర్ పి. ఆశ మరియు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ జిల్లా కో–ఆర్డినేటర్ రవి, ఏలూరు డీఎస్ఈవో రవిసాగర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా గుంటూరులో జాతీయ బాలికా దినోత్సవం




బాలికల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి బి. మనోరంజని సూచించారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కళాశాలలో మంగళవారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో ఆమె మాట్లాడారు. బాలబాలికలకు సమాన హక్కులు ఉంటాయని, బాలికలు ఎందులోనూ తక్కువ కాదని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని, బాలికలు చిన్నతనం నుండి బంగారు భవితకు బాటలు వేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పుత్రులతో సమానంగా పుత్రికలను చూడాలని సూచించారు. ఎంఈఓ మేకల లక్ష్మీనారాయణ, సీడీపీఓడి. గీతాంజలి, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, అంబేద్కర్, కళాశాల కార్యదర్శి మన్నవ మేరీ గ్రేస్, ప్రిన్సిపల్, జె. సుధీర్, పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జీవనలత, రాధిక, సుచిత, వెంకటలక్ష్మీ, యామిని, లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పాఠశాలల విద్యార్థినులు, అంబేద్కర్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్‌సీసీ గౌరవ వందనంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో తొలుత చినరావూరు పార్కు వద్ద మానవహారంగా ఏర్పడి "మగువ మగువ... కావాలి తెగువ – ఆడపిల్ల చదువు ఊరంతా వెలుగు'' అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా బాలికా దినోత్సవం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. హాఫ్ పేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గ్రామసర్పంచ్ తలమాల యర్రయ్య, క్రాఫ్ జిల్లా కో–ఆర్డినేటర్ జి. వెంకయ్య పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం బాలికల హక్కుల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, అంగన్‌వాడీ కార్యకర్త అనూష, క్రాఫ్ ప్రతినిధి గాయత్రి, వాలంటీర్లు, డ్వాక్రా మహిళలు, బాలలు పాల్గొన్నారు. బాలికలపై వివక్షత తగదని ఐసీడీఎస్ కొల్లిపర సెక్టార్ సూపర్‌వైజర్ వై. నాగమణి చెప్పారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం హైస్కూల్ విద్యార్థినులకు ఐసీడీఎస్ ఈమని సెక్టార్ ఆధ్వర్యంలో బాలికల హక్కుల గురించి వివరించారు. 8,9,10 తరగతులు బాలికలకు సోషల్ మీడియా లాభాలు, నష్టాలు, సమతుల ఆహారం గురించి వివరించారు. అనంతరం వారికి చర్చా పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జి. శకుంతల, హెచ్ఎం. గణేష్, మహిళ పోలీస్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాలికల భద్రతకు సాథిని ప్రారంభించిన కలెక్టర్ యస్.ఢిల్లీరావు ఐ.ఎ.యస్




జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్త్రీ శిశు సంక్షేమశాఖ, యన్.టి.ఆర్. జిల్లా, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సాథి (స్నేహితురాలు) సహకారంతో బాలికలకు భద్రత కల్పించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు తెలిపారు. బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు 'సాథి' ఆన్‌లైన్ గూగుల్ మెయిల్‌ను మంగళవారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ... బాలికలు, మహిళల సమస్యల పరిష్కారానికి 'మార్పు' ట్రస్టు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ రూపొందించిన సాథి ఆన్‌లైన్ రిడ్రెసల్ మెకానిజానికి అంకురార్పణ చేసినట్లు చెప్పారు. బాలికలు, యువత ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో చదువుకుంటున్నారని, దైనందిని జీవితంలో పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వాటిని బహిరంగంగా చెప్పలేక సతమతమవుతున్నట్టు తెలిపారు. 112–100 పోలీస్, 181 ఉమెన్ హెల్ప్‌లైన్, 1098–చైల్డ్‌లైన్ నెంబర్ల ద్వారా సమాచారం ఇస్తే, చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దిశ యాప్ ద్వారా పరిష్కారం చూపుతునట్లు తెలిపారు. సాథి గూగుల్ మెయిల్‌లో నమోదైన సమస్యలకు సంబంధించిన సమాచారం ముందుగా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌కు వస్తుందన్నారు. సదరు సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత విభాగాలకు తెలియజేసి, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని చెప్పారు. మెయిల్ ద్వారా సమాచారం తెలిపే



వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ. బాలికలు, యువతలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, కవితారావు, ప్రతిభా గ్రేవిసింగ్ పాటిల్, కిరణ్ బేడీ వంటి దీరస్ఫూర్తితో రాణించాలని సూచించారు. 20న "సేవ్ ద గర్ల్' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన, వ్యాసరచన వక్తృత్వ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విజేత బాలికలకు నగదు ప్రోత్సహాలు, ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో బాలల హక్కుల కమీషన్ సభ్యుడు డాక్టర్ జె. రాజేంద్ర ప్రసాద్, ఉప మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) పీడీ జి. ఉమాదేవి, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి, డీఎంహెచ్‌వో ఎం. సుహాసిని, మార్పు సంస్థ డైరెక్టర్ సూయజ్, కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, ఎం. తిరుపతమ్మ, విజయలక్ష్మి, కె. మల్లేశ్వరి, వై. తిరుపతమ్మ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సీడీపీవోలు జి. మంగమ్మ, టి. నాగరాణి, అంగన్‌వాడీల పర్యవేక్షకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో బాలపంచాయితీ ముఖాముఖి

ది. 18-2-2023న ఎన్టీఆర్ జిల్లా విజయవాలోని హోటల్ స్వర్ణ ప్యాలెస్ నందు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని "7" బాలల స్నేహ గ్రామాలైన ముస్తాబాద్, సూరంపల్లి, మాదలవారి గూడెం, పురుషోత్తపట్నం, సావరగూడెం, కొండపావులూరు, గోపవరపు గూడెం నుండి ఏలూరు జిల్లాలోని "7" బాలల స్నేహ గ్రామాలు అడవి నెక్కలం, నెక్కలం గొల్లగూడెం, కనసనపల్లి, సింహాద్రి అప్పారావు పేట, రాజవరం, వడ్లమాను, పోతవరప్పాడు మరియు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని వైయస్సార్ కాలనీ అర్బన్ వార్డులలో బాలల పంచాయితీ బాలలకు, బాలల సంబంధిత కమిటీ సభ్యులకు జిల్లా స్థాయి బాలల పంచాయితీ మరియు సిఆర్‌సి ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.




ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ జె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బాలల నాయకులుగా బాలలందరికి ముఖ్యముగా క్రమశిక్షణ తప్పకుండా ఉండాలి అలాగే చదువులో రెగ్యులర్ ప్రాక్టీస్ అవసరం అప్పుడు మాత్రమే వారు బాలల నాయకులుగా ఉన్నతమైన స్థానంలో ఉంటారని, ఆడపిల్లలకు చదువు ముఖ్యం బాల్య వివాహాలు జరిగినప్పుడు నుంచే గుణం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ మంచి స్పర్శ చెడు స్పర్శల గురించి అవగాహన కలిగి ఉండాలని మీ తోటి బాలబాలికలు అందరికీ కూడా మీరు టచ్ చేసే విధంగా ఉండాలి ఏదైనా బాలల హక్కులకు ఆటంకం కలిగితే వెంటనే స్పందించే విధంగా మరియు సంబంధిత అధికారులకు తెలియజేసి బాలల రక్షణకై ప్రతి ఒక్కరూ పనిచేయాలని అప్పుడు మాత్రమే మన సొసైటి బాలల స్నేహ సమాజంగా రూపుదిద్దుకుంటుందని వ్యాఖ్యానించడం జరిగింది.




ఈ కార్యక్రమంలో బాలలు బాలల పంచాయితీల యొక్క ముఖ్య లక్ష్యం మరియు బాలల పంచాయితీల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, బాలల సంబంధిత కమిటీల సమావేశాలలో బాల పంచాయితీ బాలలు భాగస్వామ్యం వారు చర్చించే సమస్యల గురించి చార్టుల రూపంలో రాసి ప్రతి గ్రామం నుండి బాలలు మరియు బాలల సంబంధ కమిటీ సభ్యుల వేదిక పైకి వచ్చి చేసిన కార్యక్రమాలు, మార్పులు, విజయాల గురించి చదివి కొన్ని కేస్ స్టడీస్ రూపంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిపియు వై. జాన్సన్ మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి

వాటి వలన జరిగిన సంఘటనలు బాలలకు కొన్ని కేస్టడీస్ రూపంలో వివరించి చెప్పడం జరిగింది, బాలల పంచాయితీ బాలల నాయకులు ప్రతి ఒక్కరూ హక్కుల గురించి తెలుసుకొని వాటిపై అవగాహన కలిగి హక్కులు అనుభవించినట్లయితే బాలల హక్కుల కోసం రక్షణ యంత్రాంగాలు మరియు బాలల పంచాయితీలు బలంగా పనిచేస్తున్నాయని అర్థమవుతుంది అని తెలిపారు.



ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్ పర్శన్ కె. సువార్త సిడబ్ల్యూసి యొక్క విధులు ఎలాంటి బాలలకు సిడబ్ల్యూసి ఉపయోగపడుతుందో సిడబ్ల్యూసి ద్వారా జరిగే కార్యక్రమాల గురించి తెలిపారు. బాలలు ప్రతి ఒక్కరూ విద్య నైపుణ్యతలు మంచి విలువలతో కూడిన అలవాట్లను అలవర్చుకోవాలని ఎవరకైనా మీ తోటి బాల బాలికలకు బాల్య వివాహాలు తలపెడుతున్నట్లయితే వెంటనే సీఎం పీవో అధికారులకు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100, మహిళా హెల్ప్‌లైన్ 181 నంబర్లకు డయల్ చేసి ఫిర్యాదు చేసినట్లయితే బాల్య వివాహాలు నిలుపుదల చేయబడతాయి ఈ కార్యక్రమమునకు వచ్చిన బాలల నాయకులు వారు చేసిన (గుర్తించి పరిష్కరించిన) కేస్టడీస్ గురించి వివరించి చెప్పినప్పుడు బాలల నాయకులను అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్రాఫ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్. పి. ఫ్రాన్సీస్ తంబి మాట్లాడుతూ బాలలందరూ నాయకత్వ లక్షణాలను మెరుగుపరచుకోవాలని బాలలు విద్యలోనూ, నాయకత్వంలోనూ, భాగస్వామ్యంలోనూ, ఆటపాటల్లోనూ ముందుండి మంచి జీవితానికి ప్రణాళికలు నిర్మించుకొని బాలల హక్కుల రక్షణకై ప్రతి ఒక్కరికి రక్షణ యంత్రాంగాలై అవగాహన తీసుకురావాలని బాలల చదువు భావితరాలకు వెలుగవుతుందని ప్రతి ఒక్కరూ మంచి చదువులు చదువుకొని మంచి భవిష్యత్తును పొందాలని బాలలకు సూచించడం జరిగింది.




ఈ కార్యక్రమంలో ప్రతి బాలల స్నేహ గ్రామం నుండి ముగ్గురు బాలల పంచాయితీ బాలలు, ఒక్కరు బాలల సంబంధిత కమిటీ సభ్యులు, క్రాఫ్ వాలంటీర్స్, క్రాఫ్ కో-ఆర్డినేటర్ లు సి. హెచ్. ప్రభాకర్, పి. దివ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏలూరులో బాలపంచాయితీ ముఖాముఖి




ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, పెదపాడు, దెందులూరు, పెదవేగి మండలంలోని 15 బాలల స్నేహ గ్రామాలు అయిన కొప్పాక, అమ్మపాలెం, భోగాపురం, వంగూరు, వేగవరం, చొదిమెళ్ళ, పాతముప్పర్రు, శ్రీపర్రు, మాదేపల్లి, కొత్తూరు, చాటపర్రు, జాలిపూడి, తంగెళ్ళమూడి, లంకపేట, మోతేవారితోట ఏరియాల నుంచి వచ్చిన బాలలకు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ఆధ్వర్యంలో ఏలూరు హోటల్ ఆదిత్య సెంట్రల్ నందు బాలల రక్షణ కమిటి మరియు బాలల పంచాయితీ బాలల ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించుట జరిగింది.

ఈ కార్యక్రమానికి క్రాఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి అధ్యక్షతన ప్రారంభించుట జరిగింది. ముఖ్య అతిధులుగా విచ్చేసిన గౌరవ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ మెంబర్ డా॥ జె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బాలల హక్కులు, బాలల రక్షణ కోసం గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ, ప్రభుత్వేత్తర అధికారులు పని చేస్తున్నారని అందులో భాగంగా బాలల హక్కుల కమీషన్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటి, గ్రామ వార్డు రక్షణ కమిటీలు, బాలల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని బాలలందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చదువుకునే బాలలను సంక్షేమ పథకాలను అందుకుని వాటిని ఉపయోగించుకుని పూర్తి స్థాయిలో చదువుకుని మంచి ఉన్నత విద్యను అభ్యసించి




మంచి భవిష్యత్తుకు ప్రణాళిక వేసుకోవాలని వివరించారు. తల్లితండ్రుల పట్ల, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని అదే మీకు రేపటి రోజున గౌరవం లభిస్తుందని బాలలందరూ తెలుసుకోవాలని వివరించారు. మీరంతా గ్రామాలలో బాలల పంచాయితీ నాయకులుగా ఉంటూ బాలల సమస్యలపై పర్యవేక్షణ చేస్తూ పరిష్కరించడానికి మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రతి – పిల్లవాడు ఇప్పటి నుండే మేము ఏం చదవాలి, ఏం చెయ్యాలి అని దిశా నిర్ధేశం




చేసుకుని అభివృద్ధి బాటలు వేసుకోవాలి అని మంచి ప్రవర్తన కలిగి ఉండి ఆడపిల్లలను గౌరవించాలని బాలలందరికి సూచించారు.

పెదపాడు సెక్టార్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట అధికారి కె. విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో వున్న బాలలందరూ తమ తల్లిదండ్రులకు బాలలకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి ఆ సమస్యను ఎలా పరిష్కరించుకోవాలి అనే ధైర్యంతో వివరించాలి. 18 సం॥లలోపు బాలికలకు బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే బాల్య వివాహ నిరోధక అధికారులక ధైర్యంగా తెలియజేసి బాల్య వివాహాలను అడ్డుకునేందుకు కృషి చేయాలని వివరించారు. ఒకవేళ ఎవరయినా బాల్య వివాహం చేయదలిస్తే వారికి ప్రభుత్వం 1 లక్ష నుండి 2 లక్షల వరకు జరిమానా, ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుందని ఈ విషయాన్ని బాలలందరూ అర్థం చేసుకుని బాల్య వివాహాలను అరికడుతూ గ్రామాన్ని బాలల స్నేహ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా బాలల సంరక్షణ అధికారి డా॥ సిహెచ్. సూర్యచక్రవేణి మాట్లాడుతూ ప్రతి పాఠశాల నుండి ఒక విద్యార్థిని బ్రాండ్ అంబాసిడర్ గా ఎంపిక చేయనున్నారు అని కావున మీరంతా ధైర్యంగా మాట్లాడి మీ పాఠశాలలో బాలల సమస్యలను తెలియజేసి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. మీ గ్రామాలలో / వార్డులో బడిమాని వేసిన బాలలు లేకుండా మీరు కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలియజేశారు.




బాలల రక్షణ కమిటీలు మరియు బాలల పంచాయితీ బాలల ముఖాముఖి సమావేశానికి పశ్చిమ గోదావరి జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ అధ్యక్షులు కె. హెరల్డ్ బాబు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటి కె. విజయ కుమార్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆర్. రాజేష్, ఎన్.జి.వో ప్రతినిధి ఎమ్ నికోలా, సి.డబ్ల్యూసి మెంబర్ పి. వెంకటేశ్వరరావు, క్రాఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి, క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్స్ ఎన్. రవిబాబు, పి. సుమాంజలి, గ్రామ బాలల రక్షణ కమిటి సభ్యులు, బాలల పంచాయితి బాలలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి బాలల పంచాయితీ బాలలు సిహెచ్ దుర్గా మహి, సిహెచ్. జయశ్రీ, ఆర్. స్ఫూర్తి కె. కుసుమ వ్యాఖ్యాతగా వ్యవహరించి నడిపించుట జరిగింది.

# కంచికచర్ల మండలంలో బాలల స్నేహ గ్రామాలు ప్రారంభం




బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ వి. రాజకుమారి అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించారు. బాలల స్నేహ గ్రామాల అభివృద్ధి కోసం పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బాలల రక్షణ, పోషణ, భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమన్నారు. ఎంపీడీవో బాలశంకరరావు, ఎంఈవో చిట్టిబాబు, స్నేహగ్రామాల కమిటీ జిల్లా సమన్వయకర్తలు జాన్సన్, డాక్టర్ పి. ఫ్రాన్సిస్, అంగన్‌వాడీ పర్యవేక్షకులు తారాభీ, కరీమా తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిరోధించాలి




బాల్య వివాహాలను నిరోధించాల్సిన బాధ్యత అధికారులదేనని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని భీమడోలు తహసీల్దార్ కె. షంషూద్దీన్ అన్నారు. భీమడోలు ఎంపీపీ సమావేశ మందిరంలో శనివారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, క్రాఫ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మండల బాల్య వివాహ నిషేద అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నెలలో గ్రామాలవారీగా జరిగిన బాల్య వివాహాలు, వాటిని అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో జీఎల్ఎన్‌వీ రాఘవన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన షంషూద్దీన్ మాట్లాడుతూ ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజెస్ యాక్ట్ 2006ని పూర్తిస్థాయిలలో అమలు చేసేందుకు కమిటీలు సహకరించాలన్నారు. ఎంపీడీవో జీఎల్ ఎన్ రాఘవన్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధాధికారుల కమిటీలో పంచాయితీ కార్యదర్శి, వీఆర్వో, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఇతర శాఖల అధికారులు ఉంటారన్నారు. క్రాఫ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఆర్. రాజేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిషేధ అధికారుల బాధ్యతలను వివరించారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి - గుంటూరు జిల్లా కలెక్టర్




బాల్య వివాహాలు అరికట్టడానికి ప్రభుత్వం చేసిన చట్టాలను ఖచ్చితంగా పాటించినప్పుడే బాల్యవివాహాలు పూర్తిగా నిర్మూలించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు బాల్య వివాహ నిరోధక చట్టంపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, సిడిపిఓలు, బాల్య వివాహ నిరోధక అధికారిణిలతో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్న కుమార్, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ప్రమీల, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం 17 అంశాలతో నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్) ఎనిమియా ముక్త భారత్ ఒకటని, 18 సంవత్సరాలలోపు బాలికలకు రక్తహీనత ఎక్కువగా వుంటుందని, వీరికి వివాహం చేస్తే హైరిస్క్ డెలివరీ అయి మాతృ మరణాలు కూడా సంభవిస్తాయన్నారు. బిడ్డలు బరువు తక్కువుగా పుట్టడం లేదా చనిపోవడం




జరుగుతుందన్నారు. అందువల్ల బాల్య వివాహాలను అరికట్టాలని, ప్రభుత్వం ఒకటవ తరగతి నుండి డిగ్రీ వరకు ఉచితంగా చదివిస్తున్నదని, ఇంటర్ వరకు అమ్మఒడి, ఆపై విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా చదువు అందిస్తున్నదన్నారు. అప్పటి వరకు బాలికలను చదివిస్తే వారిలో మానసిక, శారీరక ఎదుగుదల, జీవితంలో ఏ విధంగా నిలదొక్కుకోవాలనే అవగాహన ఏర్పడుతుందన్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి కఠిన చట్టాలు అమలు

జరుగుతున్నప్పటికి ప్రజల్లో ముఖ్యంగా తల్లిదండ్రుల్లో మార్పు వస్తేనే బాల్య వివాహాలు పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చున్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం వుందన్నారు. వీరు తల్లి తండ్రులను బాల్య వివాహాల విషయంలో చైతన్యపరిస్తే అరికట్టవచ్చాన్నారు. బాల్య వివాహాల వలన ఏర్పడే పరిణామాలను తల్లితండ్రులకు, బాలికలకు అర్థం అయ్యేటట్లు తెలియజేయలన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న బాల్య వివాహాలు వంటి సాంఘీక దురాచారాల వలన బాలికలు మానసికంగా, శారీరకంగాను ఇబ్బందులు పడుతున్నారన్నారు. బాల్యవివాహారహిత సమాజం కోసం, బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రజలు సహకారం అందించాలన్నార. బాలికలకు 18 సంవత్సరాల వయస్సులోపు పెళ్ళి చేయటం నేరం అన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో బాల్య వివాహాలను అరికట్టేందుకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉందన్నారు. బాల్య వివాహాల అమలులో జిల్లా నాల్గవ స్థానంలో వుందని, దీనిని జీరో స్థాయికి చేర్చాలన్నారు. బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్ మాట్లాడుతూ కఠిన చట్టాలు ఉన్న నేరాలు జరుగుతున్నాయని, మహిళలు తమ పట్ల జరిగిన నేరాలపై తమ పరువు పతుందని ఫిర్యాదు చేయడం లేదని, మహిళలు ముందుకు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేసే నేరస్తులను శిక్షించడం జరుగుతుందన్నారు. మహిళలు పదే పదే పోలీస్ స్టేషన్‌కు రావలసిన అవసరం లేదని, పోలీసులే స్టేట్‌మెంట్ కోసం మీ ఇంటి వద్దకే వస్తారన్నారు. బాల్య వివాహాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా, బాల్య వివాహ నిరోధక చట్టాలపై ప్రకారం విధించే శిక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలను చేసే తల్లితండ్రులను, మత పెద్దలు శిక్షార్హులన్నారు. బాల్య వివాహలు ఎక్కడైనా జరుగుతుంటే అధికారులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై వుందని, అలా తెలియని చేయని వారు బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారు అవుతారన్నారు.



డీసీపీవో విజయకుమార్, బాల్య వివాహ నిరోధక చట్టం 2006పై తర్ఫీదు ఇచ్చారు. బాల్య వివాహ నిషేద అధికారుల పాత్రలు, అధికారాలపై చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి సెషన్ పై తర్ఫీదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ మోహన్‌రావు, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శ్రావణబాబు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ మనోరజని, స్టెఫ్ సిఈఓ యస్. పల్లవి, మేనేజర్ బి. రాధిక, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దుర్గా భవానీ, ఐసీడీఎస్ ఉద్యోగులు, బాలికలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా క్రాఫ్ కో-ఆర్డినేటర్ జి. వెంకయ్య సంధాన కర్తగా వ్యవహరించారు.

# గుంటూరులో జిల్లా స్థాయి బాలల పంచాయితీ




బ్రాడీపేట, మెయిన్ రోడ్ హోటల్ గ్రాండ్ నాగార్జున నందు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలల పంచాయతీ బాలలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడ జరిగింది. కార్యక్రమం క్రాఫ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డా॥ పి. ఫ్రాన్సిస్ తంబి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వి మార్క్ ప్రాజెక్ట్ డైరెక్టర్, నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ (యన్‌సియల్‌పి) మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని సూచించారు. ప్రభుత్వం వారు బాలల సంక్షేమం, ఆరోగ్యం భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అమ్మఒడి, విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, నాడు – నేడు, కంటి వెలుగు వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, ఇవి బాలల అందరికీ అందే విధంగా చూడాలని సూచించారు. ఈ బాలల పంచాయతీలు గుంటూరు జిల్లాలో అన్ని గ్రామాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జి. ఆరోగ్య ప్రమీల చైర్‌పర్సన్, శిశు సంక్షేమ కమిటీ మాట్లాడుతూ బాలలు చిన్న వయస్సు నుండి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, మీ గ్రామాల్లో బాలల పంచాయతీ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని, నేటి సమాజంలో బాలలపై అనేక రకాల వివక్ష, వేధింపులు, బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా మరియు సైబర్ క్రైమ్స్ జరుగుతున్నాయని, వీటి గురించి మీ గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచిస్తూ ఎవరైనా ఆదరణ, రక్షణ లేని బాలలు ఉంటే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. టి. దుర్గా భవాని జిల్లా బాలల సంరక్షణ అధికారి డిసిపిఓ మాట్లాడుతూ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అనుసంధానంగా ఈ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆఫీస్ ఉంటుందని, జిల్లాలో బాలల కోసం వారి రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నామని, బాలలందరూ బడిలోనే ఉండాలని, బడి బయట ఉండకూడదని, మీ గ్రామాలలో ఎవరైనా బాల్య వివాహాలు చెయ్యాలి అని చూస్తే గ్రామంలో ఉన్న మహిళా సంరక్షణ కార్యదర్శి, గ్రామ సెక్రటరీ, గ్రామ సర్పంచ్‌కి తెలియజేయాలని, పెంపక పోషణ,






ఆర్థిక పోషణ సహాయం కింద 4000 రూపాయలు అనాధ బాలలకు, ఒంటరి తల్లి కానీ తండ్రి గాని ఉన్న బాలలకు మరియు హెచ్ఐవితో జీవించే వారికి, మానసిక వైకల్యంతో బాధపడే వారికి ఆర్థిక సాయం అందించటం జరుగుతుందని, అలాగే కోవిడ్‌తో చనిపోయిన తల్లిదండ్రుల బాలలకు 10 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని బాలలకు తెలియజేశారు. జి. తిరుపతిరావు రాష్ట్ర సమన్వయకర్త బచ్‌పన్ బచావో ఆందోళన్ (బిబిఎ) మాట్లాడుతూ బాలలకు మంచి స్పర్శ చెడు స్పర్శ గురించి వివరిస్తూ బాలలకు ఆపద ఎదురైతే తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, టీచర్స్‌కు, స్నేహితులకు, బాగా తెలిసిన వారికి తెలియజేయాలని అలా తెలియచేయటం వలన మిమ్ములను ఆపద నుండి కాపాడతారని తెలియజేశారు. సమీర్ కుమార్ చైల్డ్ లైన్ 1098 కో–ఆర్డినేటర్ మాట్లాడుతూ బాలలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారిని ఆ కష్టాల నుంచి విముక్తి చేయడానికి 1098కు కాల్ చేయాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారు అని ఒక్కసారి దీనికి బానిసలైన తరువాత ఎంతటి ఆకృత్యాలు, నేరాలు చేయటానికి వెనకాడరు అని బాలలు వారి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని, ఎవరైనా మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు వినియోగిస్తున్నట్లు మీకు తెలిస్తే ప్రతి గ్రామంలో మహిళా సంరక్షణ కార్యదర్శి ఉంటారని వారికి తెలియజేయాలని, అలాగే పోలీస్ హెల్ప్ లైన్ 100 తెలియజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి. వెంకయ్య, జయరాజు గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం ఉప్పలపాడు, కొప్పురావూరు, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి, చేబ్రోలు మండలం, శేకూరు గ్రామం, తెనాలి మండలం, హాఫ్ పేట గ్రామం, తుళ్ళూరు మండలం నెక్కల్లు, వడ్డమాను, అనంతవరం, బోరుపాలెం, తాడికొండ మండలం, కంతేరు, నిడుముక్కల, లచ్చన్న గుడిపూడి గ్రామాల్లో, గుంటూరు 21వ డివిజన్ పరిధిలోని కొండ వెంకటప్పయ్య కాలనీ, కృష్ణబాబు కాలనీ బాలల పంచాయితీ, బాలలు, బాలల సంబంధిత కమిటీ సభ్యులు, క్రాఫ్ సిబ్బంది సుఖన్య, సుమలత, సామ్రాజ్యం, ప్రియాంక, పల్లవి, ఆదిలక్ష్మి, ప్రియాంక పాల్, ప్రియాంక, స్రవంతి, శాంత కుమారి, పూజిత, యస్.కె. షబానా, అరుణ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



# పెదనందిపాడు మండలంలో బాలల స్నేహపూర్వక గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

గ్రామస్థాయి బాలల రక్షణ కమిటి గురించి మరియు బాలల హక్కుల గురించి పెదనందిపాడు విశ్రాంత ఉద్యోగుల భవనంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఉమెన్ అండ్ చైల్డ్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ మరియు సిఆర్ఏఎఫ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీస్ ఆధ్వర్యంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ బాలల స్నేహపూర్వక గ్రామాలుగా తీర్చిదిద్దడం గురించి మండల అధికారులు వీఆర్వో, మహిళా పోలీసులు, గ్రామ సెక్రటరీ, అంగన్‌వాడీ వర్కర్లకు ట్రైనింగ్ ఇచ్చారు.




ఈ కార్యక్రమంలో చైల్డ్ మ్యారేజీ జరగడం వలన వచ్చే అనర్థాల గురించి ఆదరణ మరియు రక్షణ కోల్పోయిన బాలలను గుర్తించడం స్థానిక సంస్థలు, బాలల పంచాయితీలు పెద్దల సహకారం బృందాలు రక్షణ యంత్రాంగాలతో కలసి పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ సుజాత దేవి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బి. విజయ కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జరీనా, భారతి, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరులో జాతీయ బాలిక దినోత్సవం




ఆడపిల్ల చదువు అందరికి వెలుగునిస్తుందని స్త్రీ శిశు సంక్షేమ, మహిళా సాధికారిక జిల్లా అధికారిని బి. మనోరంజని చెప్పారు. స్థానిక చినరావూరు పార్కు సమీపానగల అంబేద్కర్ కళాశాలలో నిర్వహించిన జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమానికి మనోరంజిని ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఐసిడిఎస్ తెనాలి ప్రాజెక్ట్ సిడిపిఓ దొడ్డపనేని గీతాంజలి అధ్యక్షతన ఆ కళాశాలలో ఐసిడిఎస్ సిబ్బంది నిర్వహించారు. అధికారులను కళాశాలకు చెందిన ఎన్‌సిసిక్యాడెట్లు గౌరవ వందనంతో ఆహ్వానించారు. అంగన్వాడి సిబ్బంది ఎన్‌సిసి క్యాడేట్లు చినరావూరు పార్కు ఎదుట మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన సభకు కళాశాల కరస్పాండెంట్ మన్నవ మేరీ గ్రేస్ అధ్యక్షతన వహించారు. మనోరంజని మాట్లాడుతూ స్త్రీలకు పురుషులతో పాటు అన్నిరంగాల్లో సమాన హక్కులు ఉన్నాయని తెలియజేశారు. ఆడపిల్ల చదువుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. చైల్డ్ రైట్స్ ప్రతినిధి ఫ్రాన్సీస్, డాక్టర్ జీవనలత, మండల విద్యాశాఖ అధికారి మేకల లక్ష్మీనారాయణ ప్రసంగించారు. అంగన్వాడీ అధికారులు నిర్వహించిన పోటీల విజేతలకు అతిథులు బహుమతి ప్రధానోత్సవం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు ఎం సుచిత్ర, సౌజన్య, వెంకటలక్ష్మి, యామిని, రాధిక సిబ్బంది ఉన్నారు.


DISTRICT LEVEL CONVER
E MEETING TO
EFFECTIVELY COMBAT
MARRIAGES
Date : 7th March 2023


DISTRICT LEVEL CONVERGENCE MEETING TO
EFFECTIVELY COMBAT CHILD MARRIAGES
జిల్లా ప్రజా పరిషత్
గుంటూరు


"Let's create child friendly society"
vel Workshop on
FRIENDLY VILLAGES / WARDS
Venue : Swarna Palace, Vijayawada






"Let's create child friendly Guntur District"
Training on different themes for
PROMOTING CHILD FRIENDLY VILLAGES
March 2023
Venue : Pedanandipadu, Guntur District
Women and Child Development Agency - Guntur



























**BOOK POST**
(Private Circulation Only)

**To.**

Published by :
**CHILD RIGHTS ADVOCACY FOUNDATION - CRAF**
# 43-79-21, SF4, Vasavi Nilayam, Mounika Vidyalayam Road, Ajithsingh Nagar, VIJAYAWADA - 15.
If undelivered please return to above Address